


# కరపత్రం

SINCE 2014

సోమవారం జూలై 14 2025 | సంపుటి :0 | సంచిక :269 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి లష్కర్ బోనాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు కేబినెట్ సహచరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.మహిళా భక్తులు అన్నం, బెల్లం, పెరుగు, వేప ఆకులతో వండిన 'బోనం'ను అమ్మవారికి సమర్పించారు. ఆలయం, దాని చుట్టుపక్కల వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. సంప్రదాయ వస్త్రధారణతో ఉన్న మహిళలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.ఈ పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. 'రంగం'తో ఈ పండుగ ముగుస్తుంది. ఈ 'రంగం'లో అవివాహిత మహిళ రాష్ట్ర భవిష్యత్తు గురించి అంచనాలను వెల్లడిస్తారు. ఆ తర్వాత ఘట్టాల ఊరేగింపు జరుగుతుంది. దీని తరువాత అమ్మవారి చిత్రపటాన్ని మోస్తున్న అలంకరించిన ఏనుగుతో ఊరేగింపు ఉంటుంది. పసుపు, కుంకుమ పూసుకున్న పోతరాజులు లయబద్ధమైన డప్పుల శబ్దానికి నృత్యం చేస్తూ ఊరేగింపుగా వివిధ ప్రాంతాల గుండా వెళతారు.

ఆషాఢ బోనాలు హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో మహంకాళి అమ్మవారిని ఆరాధించే పండుగ. భక్తులు, ముఖ్యంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన కుండలలో ఆహారం రూపంలో నైవేద్యాలు సమర్పిస్తారు.

ఈ పండుగలో భాగంగా ప్రజలు 'రంగం' లేదా భవిష్యత్తు అంచనా, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. సికింద్రాబాద్‌లో జరిగే బోనాలను లష్కర్ బోనాలు అని కూడా పిలుస్తారు. ఇది హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల్లో దాదాపు నెలరోజుల పాటు జరిగే సంప్రదాయ పండుగలో రెండవ దశ.ఈ పండుగ గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయంలో ప్రారంభమైంది. పాతబస్తీలోని లాల్ దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయం, హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయాల్లో వచ్చే ఆదివారం ఉత్సవాలు జరగనున్నాయి.సుమారు 150 సంవత్సరాల క్రితం కలరా వ్యాధి తీవ్రంగా ప్రబలిన తర్వాత ఈ పండుగ మొదట జరుపుకున్నారని నమ్ముతారు. మహంకాళి అమ్మవారి కోపం వలనే ఈ మహమ్మారి వచ్చిందని ప్రజలు నమ్మి, ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించడం ప్రారంభించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది.



## కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం

న్యూఢిల్లీ:
టాలీవుడ్ ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని, ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞగా ఆయన గుర్తిండిపోతారని మోదీ కొనియాడారు.

2లో




## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కవిత ఫిర్యాదు

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)పై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు చేశారు. వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.



## సింగరేణి నిధులు ఈ ప్రాంతంలోనే ఖర్చు పెట్టేలా చట్టం తీసుకువస్తాం: మంత్రి వివేక్

మందమర్రి:
సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కేటాయించే డీఎంఎఫ్టీ నిధులు ఈ ప్రాంతంలోనే ఖర్చు చేసేలా త్వరలో చట్టం తీసుకువస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆయన బురదగూడెం, సుభాష్ నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సింగరేణిలో నూతన గనుల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు చెప్పారు. గడిచిన ఏడాది సింగరేణి సంస్థ రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించిందని పేర్కొన్నారు. జిల్లాలోని జైపూర్‌లో మరో 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నైపుణ్య కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి ఒప్పంద కార్మికులకు వేతనాల పెంపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## ధూమ్ ధామ్ గా లష్కర్ బోనాల జాతర..

లష్కర్ బోనాలు ధూమ్ ధామ్ గా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాంకాళీ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం (జులై 13) ఉదయం 4 గంటలకు ఉజ్జయినీ అమ్మవారి ద్వారలు తెరవడంతో ప్రారంభమైన బోనాల ఉత్సవానికి ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ఉత్సవాలలో ఎంతో ప్రత్యేక ఘట్టమైన రంగం భవిష్యవాణి సోమవారం (జులై 14) నిర్వహించనున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ఇతరులు లబ్ధికి యత్నించడం సమంజసమా?

### - మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్:
ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు, క్యూ న్యూస్‌పై దాడి ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ రెండింటినీ ఆయన ఖండించారు. కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు గర్హనీయమన్నారు. క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చట్ట వ్యతిరేకమని.. గన్‌మన్ కాల్పులపై విచారణ జరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ కృషి ఫలితమే బీసీ బిల్లు, రిజర్వేషన్లు అని



మహేశ్‌కుమార్ చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై ఇతరులు లబ్ధికి యత్నించడం సమంజసం కాదన్నారు.

## హైదరాబాద్‌లో నిషేధిత ఇంజక్షన్లు స్వాధీనం

హైదరాబాద్:
నగరంలోని ఛత్రినాక పీఎస్ పరిధిలో నిషేధిత ఇంజక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.5లక్షల విలువైన 423 ఇంజక్షన్లను పట్టుకున్నారు. వాటిని విక్రయిస్తున్న నిందితులు మహ్మద్ జుబైర్, వినయ్‌ను అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు బైక్‌లు, సెల్‌ఫోన్లు, రూ.9,430 నగదు స్వాధీనం చేసుకున్నారు.




## మల్నాడు డ్రగ్స్ కేసు.. మరో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్:
కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏ4 హర్షతో పాటు మరొక నిందితుడిని ఈగల్ టీమ్ అరెస్ట్ చేసింది. ప్రధాన నిందితుడు సూర్యతో కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవలే డ్రగ్స్ విక్రయిస్తూ మల్నాడు రెస్టరంట్ యజమాని సూర్య పట్టుబడ్డాడు. నగరంలోని పలు పబ్బుల్లో డ్రగ్స్ పార్టీలను హర్ష, సూర్య నిర్వహించారు. ములుగులోని ఫాంహౌస్‌లోనూ తరచూ డ్రగ్స్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్ట్ చేశారు.



## గచ్చిబౌలిలో వాట్సప్ కోడ్‌తో డెకాయ్ ఆపరేషన్.. లొకేషన్‌కు వచ్చిన 14 మంది

హైదరాబాద్:
నగరంలోని గచ్చిబౌలిలో గంజాయి వినియోగదారులపై 'ఈగల్' టీమ్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీసులు పేర్కొన్న లొకేషన్‌కి 14 మంది రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు. వివరాల్లోకి వెళితే..ఇటీవల మహారాష్ట్రకు చెందిన గంజాయి సరఫరాదారు సందీప్‌ను ఈగల్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి ఫోన్‌లోని కాంటాక్ట్ లిస్ట్ ద్వారా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. 'భాయ్ బచ్చా ఆగయా భాయ్' వాట్సప్




కోడ్‌తో గంజాయి వచ్చిందంటూ కస్టమర్లకు పోలీసులే మెసేజ్ చేశారు. దీంతో ఆ లొకేషన్‌కు 14 మంది గంజాయి వినియోగదారులు వచ్చారు. వీరిలో ఐటీ ఉద్యోగులు, రిలేషన్‌షిప్ మేనేజర్లు, ఆన్‌లైన్ ట్రేడర్లు, విద్యార్థులు, డెంటల్ టెక్నీషియన్లు ఉన్నారు. ఓ వ్యక్తి తన భార్య, నాలుగేళ్ల కుమారుడితో అక్కడికి రావడం గమనార్హం. ఈ 14 మందికి నిర్వహించిన యూరిన్ టెస్టులో పాజిటివ్ రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూలై 14 2025

# అదృశ్యమైన ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థిని మృతి.. యమునా నదిలో మృతదేహం గుర్తింపు!



దేశ రాజధాని ఢిల్లీలో కనిపించకుండా పోయిన త్రిపురకు చెందిన 19 ఏళ్ల విద్యార్థిని స్నేహ దేబ్‌నాథ్ మిస్సింగ్ కథ సుకాంతం అయ్యింది. ఢిల్లీ ఫ్లైఓవర్ కింద విద్యార్థిని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని స్వాధీనం చేసుకన్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. కాగా కనిపించకుండా పోయిన వారం రోజుల తర్వాత స్నేహ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.

దేశ రాజధాని ఢిల్లీలో త్రిపురకు చెందిన 19 ఏళ్ల విద్యార్థిని స్నేహ దేబ్‌నాథ్ అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. విద్యార్థిని మిస్సైన ఏడు రోజుల తర్వాత ఎట్టకేలకు ఢిల్లీ ఫ్లైఓవర్ కింద ఆమె మృతదేహాన్ని గుర్తించారు పోలీసులు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆత్మ రామ్ సనాతన ధర్మ కళాశాలలో చదువుతున్న స్నేహ దేబ్‌నాథ్ జులై 7 నుంచి కనిపించకుండా పోయింది. ఆ రోజు ఉదయం 5:56 గంటలకు ఆమె తన కుటుంబ సభ్యులతో చివరిసారిగా ఫోన్లో మాట్లాడింది. తన స్నేహితురాలు పిటునియాతో కలిసి సరాయ్ రోహిల్లా రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నట్లు తెలిపింది. అయితే ఆరోజు ఆమె పిటునియాను కలవలేదు. స్నేహ ఫోన్ జులై 7 ఉదయం 8:45 గంటల నుంచి స్విచ్ ఆఫ్‌లో ఉంది.

అయితే జులై 13, 2025న ఆమె గదిలో ఒక చేతితో రాసిన నోట్ లభించింది. అందులో నేను వైఫల్యంగా, భారంగా భావిస్తున్నాను. ఇలా జీవించడం అసహనీయంగా మారింది అని రాసి ఉంది. అయితే, ఆమె సోదరి బిపాషా దేబ్‌నాథ్ ఈ నోట్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పూర్తి వివరాలు లేకుండా నోట్ ఉందని పేర్కొంది. చివరిగా ఒక క్యాబ్ డ్రైవర్ ఆమెను ఢిల్లీలోని సిగ్నేచర్ బ్రిడ్జ్ సమీపంలో దింపినట్లు ధృవీకరించాడు. ఢిల్లీ పోలీసులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్), త్రిపుర పోలీసులు సిగ్నేచర్ బ్రిడ్జ్ చుట్టూ 7 కిలోమీటర్ల వ్యాసార్థంలో, యమునా నది పరిసరాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే, సీసీటీవీ కవరేజ్ లేకపోవడంతో గాలింపు ప్రక్రియలో వారికి అడ్డంకులు ఎదురయ్యాయి. అయినా అధికారులు వెనకాడలేదు.. ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం ఢిల్లీ బ్రిడ్జ్ కింద స్నేహి మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఇక ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు స్నేహ ఆత్మహత్య చేసుకుందా.. లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

### స్నేహ మిస్సింగ్ పై రంగం లోకి దిగిన త్రిపుర సీఎం

మరోవైపు స్నేహ మిస్సింగ్ వ్యవహారంపై త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా జోక్యం చేసుకుని, వెంటనే పోలీసు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం సహాయం కోసం విజ్ఞప్తి చేసింది. స్నేహ తండ్రి, రిటైర్డ్ సుబేదార్ మేజర్, డయాలసిస్‌లో ఉన్నారు. కుటుంబం అదృశ్యం ఫిర్యాదు ఆలస్యంగా నమోదు చేయడంపై, సరైన నిఘా లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేసింది.

# కొల్లగొట్టిన ఆయుధాలను.. స్నైపర్ రైఫిళ్లుగా మార్చుతూ!



మణిపూర్ లో జాతుల మధ్య ఘర్షణలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న సమయంలో పోలీసు ఆయుధాగారాల నుంచి వేలాది ఆయుధాలను ఆందోళనకారులు లూటీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఆయుధాల్లో మార్పులు, చేర్పులు చేపడుతూ.. వాటిని మరింత ప్రమాదకరంగా మార్చినట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాల్పుల తీవ్రతను, పరిధిని మరింత పెంచేలా ఆ ఆయుధాలను మలచినట్లు వెల్లడించారు."పోలీసు ఆయుధాగారాల నుంచి దాదాపు ఆరు వేల ఆయుధాలు అపహరణకు గురయ్యాయి. వాటిలో ఏకే అసాల్ట్, పాయింట్ 303, ఇన్సాస్ రైఫిళ్లు, కార్బైన్ వంటివి ఉన్నాయి. ప్రత్యర్థులను సుదూరం నుంచే లక్ష్యంగా చేసుకునేందుకు వీలుగా వాటిని స్నైపర్ రైఫిళ్లుగా మార్చారు. సాధారణంగా పాయింట్ 303 రైఫిల్ పరిధి దాదాపు 500 మీటర్లు ఉంటుంది. కానీ, మార్పులు చేపట్టి, ప్రత్యేక టెలిస్కోప్‌ను అమర్చిన అనంతరం.. దాని పరిధి, కచ్చితత్వం, ప్రాణాంతక సామర్థ్యం మరింత పెరుగుతుంది" అని అధికారులు తెలిపారు. మణిపుర్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చిన అనంతరం.. అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను అప్పగించాలంటూ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే భద్రతా బలగాలు ఇప్పటివరకు వేలాది అక్రమ తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. గత నెలలో ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో 328, జులై మొదటి వారంలో కొండ ప్రాంతాల్లోని నాలుగు జిల్లాల్లో 203 ఆయుధాలను సీజ్ చేశాయి. రాష్ట్రపతి పాలన విధించినప్పటి నుంచి.. కొత్తగా ఆయుధాలను ఎత్తుకెళ్లిన ఘటనలేవీ నమోదు కాలేదని అధికారులు వెల్లడించారు.

# ఇక నుంచి రైళ్లలో ఏం జరిగినా తెలిసిపోతుంది.. రాత్రి వేళల్లో కూడా.. ఎలానో తెలుసా?

సాధారణంగా పట్టణాల్లో ఎక్కడైనా దొంగతనాలు జరిగితే పోలీసులు ఈజీగా వాళ్లను పట్టుకుంటారు. కానీ రైళ్లలో దొంగతనాలు జరిగితే వాళ్లను పట్టుకొవడం రైల్వే పోలీసులకు సవాలుగా మారుతుంది. దీంతో ప్రయాణికులు పొగొట్టుకున్న వాటిని తిరిగి రికవరీ చేసే అవకాశాలు కూడా చాలా తక్కువ. అందుకే ఈ సమస్యకు చెక్‌పెట్టేందుకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ట్రైన్స్‌లోనూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. వీటి సహాయంతో ట్రైన్‌లలో దోపిడీలకు పాల్పడే వారిని గుర్తించొచ్చని రైల్వేశాఖ భావిస్తోంది.

ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో దోపిడీ దొంగల బీభత్సం. ప్రయాణికులను బెదిరించి నగలు, నగదు దోపిడీ." ఇలాంటి వార్తలు తరచుగా చూస్తుంటాం. లేదంటే తోటి ప్రయాణికులకు మత్తు మందు కలిపిన ఆహార పదార్థాలు ఆఫర్ చేసి, మత్తులో ఉండగా నిలువు దోపిడీ చేసిన మాయగాళ్లు అనే తరహా వార్తలైనా చదువుతూ ఉంటాం. ఈ రెండూ కాకపోతే సీటు కోసం ఘర్షణ, దాడులు లేదా రైల్వే TTE పై ప్రయాణికుల దాడి.. ఇలా ఎన్నో రకాల ఘటనలు, ఉదంతాలు అను నిత్యం రైళ్లలో జరుగుతుంటాయి. వీటిపై కేసులు కూడా నమోదవుతుంటాయి. కానీ వాటిని దర్యాప్తు చేయడం రైల్వే పోలీసులకు సవాలుగా మారుతుంది. రైలును ఆపి దిగిపోయే నేరగాళ్లను పట్టుకోవడం మాట పక్కనపెట్టి, కనీసం గుర్తించడమే గగనమైపోతుంది. మరెక్కడైనా జరిగే నేరాల్లో పోలీసులు ఇట్టే నేరగాళ్లను పట్టుకుంటున్నప్పుడు, రైల్వే పోలీసులకు ఇదెందుకు సాధ్యం కాదన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే నగరాలు, పట్టణాలను దాటి ఈ మధ్య కాలంలో మారుమూల గ్రామాల్లోనూ సీసీటీవీ కెమేరాలను ఏర్పాటు చేయడం వల్ల పోలీసుల దర్యాప్తులో సగం పని ఆ సీసీటీవీ ఫుటేజి చేసి పెడుతోంది. కానీ కదిలే రైళ్లలో సీసీటీవీ కెమేరాలు లేకపోవడమే పోలీసులకు తలనొప్పిగా మారుతోంది.



ఇప్పుడు రైల్వేశాఖ ఆ తలనొప్పికి మందుగా.. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతికోచ్‌లోనూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకున్నప్పుడు తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని రైళ్లలో ఏర్పాటు చేసి పరీక్షించింది. ఆ ప్రయోగం విజయవంతం కావడంతో రైల్వే అన్ని కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలను స్థాపించాలని నిర్ణయించింది. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగుపరుస్తుందని రైల్వే శాఖ భావిస్తోంది. దోపిడీ దొంగలు, క్రిమినల్ గ్యాంగ్స్ అమాయక ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని తరచుగా దోపిడీలకు పాల్పడుతున్న నేపథ్యంలో కెమెరాల ఏర్పాటు ఈ తరహా నేరాలను అదుపు చేస్తాయని భావిస్తోంది. ప్రయాణికుల గోప్యతను కాపాడేందుకు, సీసీటీవీ కెమెరాలను కోచ్‌లలోని సాధారణ కదలిక ప్రాంతాలైన ద్వారాల సమీపంలో ఏర్పాటు చేయనున్నట్టు రైల్వే శాఖ వెల్లడించింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ఆ శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు, లోకోమోటివ్‌లు, కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో రైల్వే బోర్డు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

360-డిగ్రీ కవరేజ్

నార్తర్న్ రైల్వే లోకో ఇంజన్లు, కోచ్‌లలో నిర్వహించిన ప్రయోగాలు విజయవంతమైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. దీంతో కేంద్ర రైల్వే మంత్రి 74,000 కోచ్‌లు, 15,000 లోకోమోటివ్ (ఇంజన్)లలో సీసీటీవీ కెమెరాలను స్థాపించేందుకు ఆమోదం తెలిపారు. ప్రతి రైల్వే కోచ్‌లో 4 డోమ్ రకం సీసీటీవీ కెమెరాలు – ప్రతి ద్వారం వద్ద 2 కెమెరాలు , ప్రతి లోకోమోటివ్‌లో 6 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో లోకోమోటివ్ ముందు, వెనుక రెండు వైపులా ఒక్కో కెమెరా, అలాగే ప్రతి క్యాబ్ ముందు వెనుక ఒక డోమ్ సీసీటీవీ కెమెరా, రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లు ఉంటాయి.

### ఆధునిక సమస్యలకు ఆధునిక నిఘా

సీసీటీవీ కెమెరాలు తాజా స్పెసిఫికేషన్‌లతో STQC ధృవీకరణ పొందినవిగా ఉంటాయని అధికారులు తెలిపారు. హై-క్వాలిటీ పరికరాలను ఉపయోగించాలని కేంద్ర రైల్వే మంత్రి నొక్కిచెప్పారు. 100 కిమీ/గం కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో, తక్కువ వెలుతురు కలిగిన పరిస్థితుల్లోనూ అధిక నాణ్యత గల ఫుటేజ్ అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాపై ఇండియా AI మిషన్‌తో కలిసి AI ఉపయోగాన్ని అన్వేషించాలని మంత్రి అధికారులను ప్రోత్సహించారు.

### డేటా గోప్యత ప్రధానం

కోచ్‌లలోని సాధారణ కదలిక ప్రాంతాల్లో కెమెరాలను స్థాపించడం ద్వారా ప్రయాణికుల భద్రత, రక్షణను మెరుగుపడుతుంది. అదే సమయంలో గోప్యతను కాపాడుతూనే, ఈ కెమెరాలు దుండగులను గుర్తించడంలో సహాయపడతాయని రైల్వే శాఖ చెబుతోంది. ఈ చర్య కేవలం రైళ్లలో జరిగే నేరాలను మాత్రమే కాదు, ఎక్కడెక్కడో నేరాలు చేసి రైళ్లలో పారిపోయే ప్రయాణికులను గుర్తించడంలోనూ సీసీ ఫుటేజి దోహదపడనుంది.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కవిత ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

అనంతరం జూబ్లీహిల్స్‌లోని గుత్తా నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "తెలంగాణలో ఆడబిడ్డలంటే ఎంతో గౌరవం ఉంటుందన్నారు. బీసీ బిడ్డల్లో గౌరవించే అవకాశం మెండుగా ఉంటుందన్న కవిత.. రాజకీయాల్లో మహిళలపై పురుష పదజాలం వాడడంతో రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు."తెలంగాణ జాగృతి విషయంలో బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం చేస్తూనే ఉన్నాం. మీరు బీసీ బిడ్డా కాబట్టి ఏదీ పడితే అదీ మాట్లాడితే సరికాదు. తీన్మార్ మల్లన్న మీరు మాట్లాడిన మాటలకు మావాళ్ళకు కోపం వచ్చి నిరసన చేశారు. ఇంత మాత్రనికే గన్‌ఫైర్ చేసి చంపేస్తారా!??. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా !?. నేను ఊరుకునే ప్రసక్తే లేదు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. లేదంటే మీరు వెనకనుండి మాట్లాడించారని భావించాల్సి ఉంటుంది. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కవిత డిమాండ్ చేశారు."ఇప్పుడు సెషన్స్ లేవు కాబట్టి.. మీరు ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేయాలని ఛైర్మన్ సూచించారు. వెంటనే తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలి. 24 గంటలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఎమ్మెల్సీ మహిళా నేతపై చేసిన వ్యాఖ్యలను పట్టించుకోకపోతే.. మిగతా సాధారణ మహిళల పరిస్థితి ఏంటీ? సీఎం, డీజీపీకీ రిక్వెస్ట్ చేస్తున్నా.. ఫైరింగ్ మీద పూర్తి ఎంక్వైరీ చేయాలి. గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారు. తీన్మార్ మల్లన్న ఎవరు అసలు.. నన్నెందుకు అడ్డుకుంటాననీ అరుస్తూ గోలా గోలా చేస్తున్నాడు" అంటూ కవిత వ్యాఖ్యానించారు.

కాగా, ఇవాళ ఉదయం(ఆదివారం) తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కాగా, 3.30 గంటలకు డీజీపీని కలిసి కవిత ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీస్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.

తీన్మార్ మల్లన్న నాపై అసభ్య కామెంట్స్ చేశారు: ఎమ్మెల్సీ కవిత

మలన్న కార్యాలయానికి చేరుకున్న పోలీసులు.. పరిస్థితిని అదుపు చేశారు. ఇరువర్గాలను ఆఫీస్ నుంచి పంపించివేశారు. కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిపై స్పందించిన మల్లన్న తనపై కవిత అనుచరులు హత్యాయత్నం చేశారంటూ ఆరోపించారు. హత్యాయత్నాన్ని ఆపేందుకు తన గన్ మెన్ గాల్లోకి కాల్పులు జరిపారన్నారు.

# ధూమ్ ధామ్ గా లష్కర్ బోనాల జాతర..

మొదటి పేజీ తరువాయి

రంగం కార్యక్రమం కోసం కుమ్మరి ఇంటి నుంచి పండితులు మేళతాళాలతో పచ్చి కుండను ఆలయానికి తీసుకురానున్నారు. ఉదయం 8-9 గంటల ప్రాంతంలో భవిష్యవాణి కార్యక్రమం మొదలవుతుంది. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి చెప్పనున్నారు. రంగం అనంతరం , ఘనంగా అమ్మవారి అంబారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం పలహార బండ్ల ఊరేగింపు చేబడతారు. ఈ ఊరేగింపు కోసం కర్ణాటక తుంకూరు లోని శ్రీ కరిబసవ స్వామి మఠం నుంచి 33 ఏళ్ల లక్ష్మీ అనే ఆడ ఏనుగును ఇప్పటికే తెలంగాణకు తీసుకువచ్చారు. అటవీ శాఖ చట్టాల ప్రకారం అన్ని జాగ్రత్తలతో శనివారం(జులై 12) ఏనుగును తీసుకొచ్చారు అధికారులు . ఈ ఏనుగు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతరలో భాగంగా అంబారీ ఊరేగింపులో పాల్గొంటుంది. లష్కర్ బోనాలు ముగిసిన తర్వాత.. 20వ తేదీన మండిలోని నల్లపోచమ్మ, మహంకాళి దేవాలయం, 21వ తేదీన అక్కన్న మాదన్న ఆలయాలకు సంబంధించి అమ్మవారి ఊరేగింపు లో ఏనుగు లక్ష్మీ పాల్గొంటుంది. వేడుకల అనంతరం జూలై 23న ఏనుగును తిరిగి కర్ణాటకకు తరలిస్తారు అధికారులు.

# కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

'కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి.' అని 'ఎక్స్' ఖాతా ద్వారా సంతాపం తెలిపారు.

### ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న నటుడు

ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మరణం బాధాకరం. తన అద్భుతమైన నటనా ప్రతిభతో కోట ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. ఆయన సినిమాకు చేసిన సేవలకు గాను ఆయనకు 2015లో పద్మశ్రీ అవార్డు లభించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిన్నా' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంతాపం తెలిపారు.

# గచ్చిబౌలిలో విడివిడిగా 15 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ అరెస్ట్ -ఎందుకే తెలిస్తే బిత్తరపోతారు



హైదరాబాద్‌లో ఐటీ కారిడార్‌లో గంజాయి వాసన గుప్పుమంది. 'బచ్చాఆగయా' అనే కోడ్ మెసేజ్‌తో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని ఈగల్ టీమ్ పట్టుకుంది. అతనిచ్చిన సమాచారంతో చేసిన ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్‌లో గంజాయి తీసుకుంటున్న 15 మంది ఐటీ ఉద్యోగులు పోలీసులకు చిక్కారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా గంజాయి దందా గుట్టు రట్టు చేసింది ఈగల్ టీమ్. ప్రత్యేకంగా నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లో డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐటీ క్యాంపస్‌లు, టెక్ కారిడార్ ప్రాంతాల్లో ఈ స్థాయిలో గంజాయి అమ్మకం, వినియోగం జరగడంపై అధికారులే స్టన్ అయ్యారు. పోలీసులు అరెస్టు చేసిన డ్రగ్ పెడ్లర్ సందీప్.. 'బచ్చాఆగయా' అనే కోడ్ పేరుతో గంజాయి కొనుగోలుదారులతో కమ్యూనికేషన్ చేస్తుండటాన్ని గుర్తించారు. ఇందుకోసం అతను 100 మందితో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశాడు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే టార్గెట్ అయినట్లు వెల్లడించారు. దీంతో గంజాయి వినియోగించేవారిని పట్టుకునేందుకు అధికారుల డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 15 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గంజాయి కోసం వచ్చి పోలీసులకు చిక్కారు. వీరంతా సందీప్ ద్వారా మెసేజ్‌లు పొందుతూ.. మత్తు పదార్థాలు కొంటున్నట్లు నిర్ధారణ అయ్యింది. పోలీసుల వివరాల ప్రకారం.. గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పనిచేసే యువత గంజాయి వాడకానికి బానిసలవుతున్నట్లే గమనించామని వెల్లడించారు.

## జాతీయవాదంతో కన్నూర్ ముఖ చిత్రాన్ని మార్చిన "మాస్టారు"

# వామపక్ష హింసకు చరమ గీతం

- కేరళలో స్పష్టమవుతున్న మార్పు

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

ధైర్యానికి నిలువెత్తు రూపం, సైద్ధాంతిక నిబద్ధతకు ప్రతిరూపం, అట్టడుగు స్థాయి నుంచి ఎదిగి, శక్తిమంతునిగా నిరూపింతం చేసుకున్న వ్యక్తి, కేరళలోని కన్నూర్ కి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఆరెస్సెస్ కార్యకర్త సదానందన్ మాస్టర్ ను "రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేశారు".

సామాజిక సేవలో నిత్యం ముందుండే సదానందన్ మాస్టర్ ను బీజేపీలో అందరూ "మృత్యుంజయుడు" గా పిలుచుకుంటారు. 1994 లో సీపీఎం కార్యకర్తలు ఆయనపై ఘోరంగా దాడికి దిగారు.

ఈ దాడిలో సదానందన్ మాస్టర్ రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. అయినా.. సీపీఎం నేతల గుండాగిరీకి ఏమాత్రం వెరవలేదు. సిద్ధాంతం పట్ల, అంతే స్థిరచిత్తంతో సామాజిక సేవలో పాల్గొన్నారు. మేరు పర్వంతం లాంటి ధైర్యాన్ని ప్రదర్శిస్తూ.. ముందుకే సాగారు. నిత్యం చిరునవ్వు, నిండైన ధైర్యం, సంకల్ప బలంతో పుష్టిగా వున్న వ్యక్తి మాస్టారు. తన రెండు కాళ్లు పోగొట్టుకున్నా... మున్ముందుకే సాగారు. గ్రామీణ విద్యకే తన జీవితాన్ని అంకితం చేశారు. నిత్యం రాజకీయ హింస చెలరేగే కన్నూర్ లోనే మార్పుకు శ్రీకారం చుట్టారు. కన్నూర్ రాజకీయ బాధితుల పక్షాన నిలబడి వాదించారు కూడా. అమానవీయ కమ్యూనిస్టు భావజాలం, దాని హింసకు వ్యతిరేకంగా నిలబడుతూ, జాతీయవాదానికి చిహ్నంగా నిలబడ్డారు.

అయితే.. విచిత్రం తెలుసా.. చిన్నతనంలో సదానందన్ మాస్టారు సీపీఎం సభ్యుడు. యూనిట్ కార్యదర్శి కూడా. అయితే ఎదుగుతున్నా కొద్దీ... ఆ భావజాలంలో వున్న శూన్యతను, డొల్లతనాన్ని, హింసావాదాన్ని వ్యతిరేకించాడు.

**– ఆ తర్వాత సీపీఎంను విడిచిపెట్టి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వైపు ఆకర్షితులై, కార్యకర్తగా ఎదిగారు**

కన్నూర్ ప్రాంతంలో ఆరెస్సెస్ విస్తరణకు విశేషంగా కృషి చేశారు. జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కూడా అప్పట్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఇదే అక్కడి కమ్యూనిస్టు నేతలకు ఆకలింపు కాలేదు. సీపీఎంను వదిలి ఆరెస్సెస్ వైపు వెళ్లడాన్ని అదో పెద్ద నేరంగా భావించారు. జాతీయవాద భావజాలాన్ని, జాతీయవాదుల్ని అణచడానికి సీపీఎం వారు హింసాత్మక మార్గాలన్ని ఎంచుకున్నారు. అవకాశం కోసం కాచుక్కూర్చున్నారు. సదానందన్ మాస్టార్ తన సోదరి వివాహానికి సంబంధించిన సన్నాహాల్లో మునిగారు. ఆహ్వాన పత్రాలు పంచే పనిలో వున్నారు. సరిగ్గా అదే సమయంలో అంటే (1994, జనవరి 25) న కమ్యూనిస్టు కార్యకర్తలు సదానందం మాస్టార్ వాహనాన్ని అడ్డగించారు. ఆయన్ను బయటికి లాగి, దారుణంగా కొట్టారు. అత్యంత పాశవికంగా, గూండాల మాదిరి ప్రవర్తిస్తూ అతని రెండు కాళ్లనూ నరికేశారు. దీంతో రోడ్డు మీదే విపరీతమైన నొప్పితో మాస్టారూ విలవిలడారు. రక్తపు మడుగులో పడిపోయారు.



దీంతో అతడు చనిపోయాడని కమ్యూనిస్టు కార్యకర్తలు భావించి, రోడ్డుమీదే వదిలేసి వెళ్లిపోయారు. ఇంత క్రూరాతి క్రూరంగా కమ్యూనిస్టు నేతలు ప్రవర్తించారు. కానీ... సదానందన్ మాస్టారు బతికే వున్నారు. వెంటనే అతని స్నేహితులు, సంఘ స్వయంసేవకులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. తెగిపడ్డ రెండు కాళ్లను కూడా ఆస్పత్రికే తీసుకెళ్లారు. ఆ తర్వాత మాస్టారు ప్రాణాలతో బయటపడ్డారు. కానీ కాళ్లను కోల్పోయారు. అప్పటి నుంచి కృత్రిమ కాళ్లను అమర్చుకొని, నడుస్తున్నారు. నేటికీ సిద్ధాంతాన్నే అసిధార వ్రతంగా ఉపాసిస్తూ, అచంచలమైన నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు. కేరళలో జాతీయవాద ఉద్యమానికి దృఢమైన సంకల్పానికి ప్రతీకగా నిలిచారు.

తరువాత బీజేపీలో చేరి, ఎన్నికల్లో కూడా పోటీ చేశారు. మరో కీలకమైన విషయం కూడా మాస్టారి జీవితంలో వుంది. ఇంత దారుణమైన దాడి జరిగి, కాళ్లు పోగొట్టుకున్న సమయంలోనే ఆయన వివాహం కూడా నిశ్చయమైంది. ఆయన్ను బెడ్ మీద చూసిన కాబోయే భార్య చలించిపోయింది. కొంత కాలం డ్రిపెషన్ లోకి కూడా వెళ్లిపోయారు. అయినా.. తాను సదానందం మాస్టార్ నే పెళ్లి చేసుకుంటానని తెగేసి చెప్పారు. ఆయన్నే వివాహం కూడా చేసుకున్నారు. కోలుకున్న తర్వాత ఆయన పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేశారు. విద్యార్థులు సదానందన్ మాస్టార్ ను ఓ హీరోగా ఉపాసించారు. మాస్టారూ తన కృత్రిమ అవయవాలతోనే పుస్తకాలు, లంచ్ బ్యాగును తీసుకొని, నిత్యం చిరునవ్వుతోనే పాఠశాలకు వెళ్లి, ఉపాధ్యాయ బాధ్యతను నెరవేర్చారు. విద్యార్థులందరూ అతడ్ని ప్రేమతో "మాషే" అని పిలుచుకుంటారు.

**– కమ్యూనిస్టు పార్టీ గ్రామం "కన్నూర్"**

కన్నూర్ అనేది కమ్యూనిస్టులకు బలమైన కోట. దాదాపు 40 గ్రామాలు సీపీఎం పార్టీకి గట్టి పట్టున్న ప్రాంతాలే. ఇతర పార్టీలు పనిచేయడానికి గానీ, విస్తరణకు గానీ అనుమతించరు కూడా. పత్యం, మోకేరి, కిజక్కే, కాతిరూర్, కయ్యూర్, చోక్లి, పంథక్కల్, మడపీడిక, పూక్కోమ్, పరాడ్, మనంతేరి ప్రాంతాలు అందులో ముఖ్యమైనవి. ప్రజాస్వామ్యాన్ని తుంగులో తొక్కి, కమ్యూనిస్టులు.. అక్కడ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని గ్రామాల్లో అయితే ఏకంగా "కమ్యూనిస్టు పార్టీ గ్రామానికి స్వాగతం" అని బోర్డులే వుంటాయి.

**– నిజమైన ఫాసిజం ఈ కమ్యూనిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో కనిపిస్తుంది**

అంతేకాకుండా కమ్యూనిస్టు పార్టీ జెండాలు, గోడ పోస్టర్లు, బ్యానర్లు మాత్రమే వుంటాయి. ఇతర పార్టీల జెండాలు గానీ, గోడ పోస్టర్లు గానీ, బ్యానర్లను కానీ అనుమతించరు. ఇంత ఘోరంగా రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కమ్యూనిస్టు నేతలు తుంగలో తొక్కేస్తారు.

**– అసహన వాదానికి కమ్యూనిజం ప్రతిబింబం**

ఇంకో ప్రమాదకర విషయం ఏమిటంటే ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కూడా లేవు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఈ గ్రామాలుంటాయి. నిరుద్యోగం కూడా అంతే స్థాయిలో వుంటుంది. అయితే.. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి.

**– సదానందం మాస్టార్ చేసిన కృషి, జాతీయవాదులు, స్వయంసేవకుల కృషి, ఆదర్శవాదంతో కమ్యూనిస్టు గ్రామాల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నాయి**

కమ్యూనిస్టు నేతల కబంధ హస్తాల నుంచి ప్రజలు బయటికి వస్తున్నారు. ఇంతటి మార్పు రావడానికి చాలా మంది స్వయంసేవకులు తమ ప్రాణాలను మాత్రం కోల్పోయారు. స్వలాభాపేక్ష లేని స్వయం సేవకుల త్యాగాలు కల్లోల కేరళలో మార్పును తీసుకువస్తున్నది.

## జూలూరుపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం భద్రాచలం జిల్లా బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామపంచాయతీ పరిధిలో రామచంద్రపురం గ్రామంలో ఆషాడ మాస బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది చిన్న పెద్దలు భక్తిశ్రద్ధలతో ఉదయం దేవతలకు బోనాలు ఎత్తుకొని ప్రతి ఇంట స్వామివార్లకు సమర్పించారు గ్రామంలో పాడిపంట , ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులు మనస్ఫూర్తిగా కొబ్బరికాయలు కొట్టి భక్తులు మేకలు కోళ్లు స్వామివార్లకు మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చిన్న పెద్దలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహా పోచమ్మ ను దర్శించుకున్న రాష్ట్ర బిజెపి నాయకులు

**కరపత్రం ప్రతినిధి జులై 13 బాసర**

నిర్మల్ జిల్లా:– కేంద్రంలో మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని ఆషాడమాసం బోనాల సాంస్కృతి సాంప్రదాయాలు స్త్రీ శక్తి ప్రతీక మహిళల బోనాలను ( అన్నం బెల్లం, పసుపు, కుంకుమ లతో అలంకరించిన కుండ ) తలపై ఎత్తుకొని అమ్మవారికి సమర్పిస్తారు ఇది గౌరవాన్ని సాంస్కృతి సాంప్రదాయాలను చాటుతుందని తెలిపారు ఈ సందర్భంగా ఆదేల్లీ మహాపోచమ్మ ఆలయాన్నికూడా దర్శించుకోవడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ తన మిత్ర బృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ పూజా కార్యక్రమంలో పోడెల్లి చిన్నయ్య మాజీ కౌన్సిలర్ పొ డెల్లి గణేష్ వెన్నెల చిన్నయ్య బండారి ప్రకాష్ లు పాల్గొన్నారు

## 94 సంవత్సరాల వృద్ధురాలకు తొంటీ ఎముక ఆపరేషన్ విజయవంతం చేసిన డా. ప్రవీణ్ చీదళ్ళ అభినందనలు తెలిపిన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ : మోదుగు జోగారావు

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రిజిల్లా బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం : గణేష్ టెంపుల్, జులై (13): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు,బాత్ రూమ్ లో కాలుజారి,తుంటి ఎముక విరిగి,ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు శ్రీ షణ్ముఖ హాస్పిటల్ డా. ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ వారి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పధకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్ధురాలికి తుంటి ఎముక ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ ని వారి సిబ్బందిని కోరినారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు...

**– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా బ్యూరో**

కొత్తగూడెం, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి




వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని, ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత, భత్యాలు లేక కుటుంబాలకు విద్యా, వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, వినయ్, పూణెం మురళి, కిట్టుతదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

**కరపత్రం ప్రతినిధి జులై 13 బాసర**

నిర్మల్ జిల్లా :–తనూర్ మండల కేంద్రానికి చెందిన ధర్మోడ్ గంగాధర్ కు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా లబ్ధిదారుని నివాసానికి వెళ్లి 60 వేల చెక్కును అయన అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధిలా మారిందని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వేల..రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేదలకు సీఎం సహాయనిధి కొండంత అండనిస్తుందని, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి వివరించారు. ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారుల కుటుంబీకులు, సీఎం రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ ఘని, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌలాఖాన్, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.



## మెహేర్వలి కాలనీ సమస్యల పరిష్కారానికి ఈర్ల రాజు సొంత ఖర్చుతో వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి జిల్లా బ్యూరో**

పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ పరిధి మెహేర్వలి కాలనీలో నూతనంగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ నాయకత్వంలోని కార్యవర్గం పిలుపు మేరకు బీజేపీ అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మెహర్ వ్యాలీ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు. వర్షాకాలంలో తీవ్రంగా ఎదురవుతున్న వరదనీటి సమస్యను స్వయంగా పరిష్కరించేందుకు తన సొంత ఖర్చుతో వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యను ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్న మెయిల్ అంజి రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. కొద్ది రోజుల క్రితం మిషన్ భగీరథ పథకం ద్వారా కాలనీలో నీటి సమస్యను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ సహా పరిసరంలోని అన్ని కాలనీలు, అపార్టుమెంట్ల సమస్యల పరిష్కారం కోసం కూడా ఎంపీ, ఎమ్మెల్సీ సహకారంతో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా మెహేర్వలి కాలనీ సొసైటీకి మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేందర్ గౌడ్కు ఆయన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులు బీజేపీ మండల నేతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ అమీన్పూర్ మండల జనరల్ సెక్రటరీ రాజ్కుమార్ గౌడ్ నల్లగొని, దుర్గానగర్ ప్రెసిడెంట్ రాకేష్ సముద్రాల, మండల ఉపాధ్యక్షులు, సొసైటీ కార్యవర్గ సభ్యులు రాములు, పునీమా రెడ్డి, రామ్ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చైతన్యంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి రాజకీయ వ్యవస్థలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుంది

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా బ్యూరో**
ప్రొఫెసర్ హరగోపాల్ గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్యం లాంటి మౌలిక రంగాలు నాశనమయ్యాయని, ప్రజల రాజకీయ చైతన్యంతో, రాజకీయ పార్టీల స్వభావంలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడి సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. అప్పుల ఊబిలో తెలంగాణ ప్రభుత్వం - కారణాలు - పరిష్కారాలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హొటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి నాయకత్వం వహించిన కెసిఆర్ మేధావుల సూచనలను పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ ఎవరి మాట వినలేదని, నేటి పాలకులు మేధావుల సూచనలను విన్నప్పటి వాటి అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఆర్థిక శాస్త్రంలో విశ్లేషణలు, సూచనలు ఉంటాయని, రాజకీయ శాస్త్రంలో, రాజకీయాల్లో పరిష్కారాలుంటాయని అన్నారు. తెలంగాణలో పరిష్కారం చూపాల్సిన రాజకీయాలే సమస్యగా మారిన దుస్థితి నెలకొందని అన్నారు. రాజకీయాలకు, ఉపయోగకరమైన నిర్ణయాలకు ప్రజలు కేంద్రంగా ఉంటారని అలాంటి ప్రజల నుండి విలువైన సూచనలు, సలహాలు తీసుకొని పాలకులు అభివృద్ధి ప్రణాళికలు రచించి అమలు పరచాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం నయా ఉదారవాద విధానాల్లో మార్పులు చేయాల్సిన అవసరముందని అన్నారు. విలువలు, ప్రజల అభివృద్ధి లేని రంగాల్లో అభివృద్ధి జరగడం వల్ల సమగ్ర అభివృద్ధి జరగడం లేదని, గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్య, వ్యవసాయ, ఉపాధి రంగాలు కుదేలయ్యాయని, ఆరోగ్యశ్రీ వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు, ఫీజు రీఎంబర్స్మెంట్ వల్ల ప్రభుత్వ విద్య నాశనమయిందని అన్నారు. సామాన్య ప్రజలు వాస్తవ స్థితిగతులను అర్థం చేసుకునే స్థితిలో లేరని, ప్రభుత్వ విద్య, వైద్యం వల్ల మేలు జరగదనే బలమైన భావన ప్రజల్లో నెలకొన్నదని అన్నారు. పాలకులు, వ్యాపారులు కలిసి ప్రజలను ఇలాంటి దుస్థితికి నెట్టారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగం బాగుపడాలంటే రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, విలువలతో కూడిన రాజకీయాలు నిర్మితం కావాలని అన్నారు. పౌర సమాజం నిశబ్దంగా ఉంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ప్రజల చైతన్యంతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమని అన్నారు. ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాలు బాగుపడే పాలన కోసం ప్రజలు చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరముందని అన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ అన్ని రకాలుగా ఆగమైన వర్గాలకు న్యాయం జరిగే కొరకు ఏర్పడిన తెలంగాణలో దొరల పాలనలో మరింత ఆగమైందని, మానవాభివృద్ధితో కూడిన ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలుపరచాలని, ఆర్థిక రంగాన్ని బాగుపరచే నూతన అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో మేధావులను, ఆర్థిక నిపుణులను, ఉద్యమకారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడడానికి ప్రజల నుండి వారి విలువైన సూచనలను తీసుకోవడానికి రాష్ట్రమంతా సదస్సులను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ప్రొఫెసర్లు డి నర్సింహారెడ్డి, ఆర్ వి రమణమూర్తి, సదానందం, ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ అప్పులు చేయని దేశం ఉండదని, అభివృద్ధి నమూనాలో అప్పులు సహజమని, వారసత్వంగా వచ్చిన అప్పుల నమూనాలో భాగంగానే కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల ఆగమైందని అన్నారు. 1995 లో చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నయా ఉదారవాద ఆర్థిక విధామాలను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి కాలంలో కూడా కొనసాగించడమే కాకుండా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ పాలనలో అన్ని తానై ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని, రాష్ట్ర వృద్ధి రేటును పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని అన్నారు. 40 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి నుండి




170 మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచిందని, రాష్ట్ర అవసరాలకు మించి ఉత్పత్తిని ఏమి చేయాలో అర్థం కానీ స్థితిలో నేటి తెలంగాణ ఉందన్నారు. పెద్ద ప్రాజెక్టుల నుండి, చిన్న నీటిపారుదల అభివృధి, 24 గంటల ఉచిత కరెంటు కల్పన అంతా వరి ధాన్యం ఉత్పత్తి కోసమే జరిగింది. వరి సాగుకు యాడాదికి 50 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయిస్తుంది. 68 వేల కోట్ల వరి ఉత్పత్తికి 50 వేల కోట్ల ఖర్చు వల్ల తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అన్నారు. ఈ స్థితినే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాల్సిన దుస్థితి కొనసాగుతుందని తద్వారా మిగతా రంగాలన్నీ కుదేలై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నానాటికి దెబ్బతింటుందని అన్నారు. ఆర్థిక సహాయం అవసరం లేని పెద్ద రైతులకు పంట సహాయం చేయడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రత్యామ్నాయ వ్యవసాయ అభివృద్ధిని, ఉన్నత విద్య అభివృద్ధిని పట్టించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో మొత్తం వ్యాపారాలు, సంపద రాష్ట్రేతరులదేనని అన్నారు. ఉచిత పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై భవిషత్ ఆగమయ్యే స్థితి ఏర్పడిందని, రైతు బంధు లాగానే ఫీజు రీఎంబర్స్మెంట్ దుర్వినియోగమవుతుందని, ఉచిత పథకాల వల్ల అభివృద్ధి తిరోగమనం చెందుతుందని అన్నారు. విదేశీ కంపెనీలు ఇండియాకు వస్తుంటే మన దేశంలో చదువుకున్న విద్యావంతులు విదేశాలకు వెళుతున్న దుస్థితిని గమనించాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిష్ణాతులతో కూడిన ప్రణాళిక సంఘాన్ని వేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతను గాడిలో పెట్టడంతో పాటు సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరాముందని అన్నారు. ఈ సదస్సు అతిథులకు వీరమల్ల బాబురావు స్వాగతం పలుకగా మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, సుశీల, చాపర్తి కుమార్ గాడ్గే, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బుసిగొండ ఓంకార్, వల్లాల జగన్ గౌడ్, సంఘాని మల్లేశ్వర్, కొంగ వీరాస్వామి, మేకల కేదారి యాదవ్, నలిగింటి చంద్రమౌళి, లంకా పాపిరెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి, పల్లపు సమ్మయ్య, న్యాయవాదులు విలాసాగరం సురేందర్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, బండి మొగిలి, జె జె స్వామి, వివిధ సంఘాల నాయకులు పెండ్లి అశోక్ బాబు, మంద వీరస్వామి, పరిశరాములు, తిరుపతి, బట్టి శ్యామ్ యాదవ్, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, సురేఖ, స్వరూప, గోధుమల కుమారస్వామి, కొంగర జగన్, సాంబలక్ష్మీ, సూరం నిరంజన్, కూరపాటి భార్గవి, సద్గుణ, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కష్టాలను చూసి పట్టుదలతో చదివి ర్యాంకు సాధించా

- ఆల్ ఇండియా ర్యాంకర్ ఇట్టబోయిన సాయి శివాని



**కరపత్రం ప్రతినిధి ఆత్మకూర్**
తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి ఆర్థిక ఇబ్బందులతోటి బయటపడాలని పట్టుదలతో ఇంట్లో కూర్చొని చదువుకొని ఆల్ ఇండియా 11 ర్యాంకు సాధించాలని ఇట్టబోయిన సాయి శివాని అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పరకాల ఆర్డిఓ నారాయణ, విశిష్ట అతిధి పరిటాల బాలకృష్ణమూర్తి, జిల్లా ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు శాయంపేట ఎస్ ఓ మేడ ప్రవీణ్, నీరుకుల మాజీ సర్పంచ్ అక్కల కుమారులు ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకోకుండానే ఇంట్లోని కూర్చునే చదివి ఆల్ ఇండియా ర్యాంకు సాధించాను అన్నారు. నన్ను ఎంతో ఆదరభిమానంతో సన్మానించిన గ్రామస్తులను ఎప్పుడూ మరువనని గ్రామ అభివృద్ధితోపాటు చిన్న కేశవ స్వామి దేవాలయంలో కూడా అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, కుల సంఘాల పెద్దమనుషులు పాల్గొన్నారు

## మైనర్ డ్రైవింగ్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్: 54 వాహనాలు సీజ్, 68 మందికి కౌన్సెలింగ్

**కరపత్రం ప్రతినిధిజులై 13 బాసర**
నిర్మల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గాను, జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 54 మైనర్ డ్రైవింగ్ వాహనాలను సీజ్ చేశారు. అలాగే, మైనర్లు, వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 68 మందికి సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు అక్కడికక్కడే కౌన్సెలింగ్ ఇచ్చారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమాని (తల్లిదండ్రుల)దే బాధ్యత అనిలు స్పష్టం చేశారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. గతంలో 70 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా, మైనర్లు, వారి తల్లిదండ్రులు కలిపి 107 మందికి కౌన్సెలింగ్ ఇవ్వబడింది. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల లు పాల్గొన్నారు.




## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, శాంతి భద్రతలకు భంగం కల్గించే వారిపై కఠిన చర్యలు,అవసరమైతే పీడీ యాక్ట్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**కరపత్రం ప్రతినిది కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జులై: 13**

- రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా

జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎవరినైనా ఉపేక్షించబోమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో గత కొద్ది సంవత్సరాల క్రితం నుండి నకిలీ విత్తనాలు సరఫరా చేస్తూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోరంట్ల సురేష్ బాబు పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే, సామాజిక స్థిరతను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిని గుర్తించి, అవసరమైతే వారిపై పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. జిల్లాలోని రౌడీషీటర్లు పాత నేరస్తులపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, నేరాలకు అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు. అలాంటి సంఘటనలు ఏవైనా చోటుచేసుకుంటే వెంటనే డయల్ 100 కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలను కోరారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం

పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్యాలయం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి - బీసీ సంక్షేమ సంఘం ఎంబడి.చంద్రశేఖర్

**కరపత్రం ప్రతినిది బాసర జులై 13**
నిర్మల్ జిల్లా :-బీసీ ల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, అతని కార్యాలయంపై జరిగిన దాడిని. నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు ఎంబడి. చంద్రశేఖర్ ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీసీ ల ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్రంలో నిస్వార్థంగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న పై దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని యావత్ బీసీ సమాజంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, ఈ దాడి వెనకున్న సూత్రధారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దాడి ఘటనకు సూత్రధారులు, పాత్రధారులను కఠినంగా శిక్షించాలని, తీన్మార్ మల్లన్నకు తగిన భద్రత కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని, బీసీలపై ఈ దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్ పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందని, వ్యక్తుల పట్ల భిన్నభిప్రాయాలు ఉంటే దానిని ఖండించడానికి వివిధ మాధ్యమాలున్నాయని, భౌతిక దాడులకు పాల్పడితే సహించేది లేదని అన్నారు.



## వేయిస్తంభాల గుడిలో దర్శనం చేసుకున్న మనం ప్రజలు న్యూస్ సీఈఓ దుపటి సుమన్

**కరపత్రం ప్రతినిధి వరంగల్ జులై 13**
వరంగల్ జిల్లా లో ని ప్రముఖ పురాతన ఆలయమైన వేయిస్తంభాల ఆలయం లో మనం ప్రజలు దిన పత్రిక సీఈఓ దుపటి సుమన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అయన వెంట హైద్రాబాద్ ఎస్టేట్ దిన పత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మెడిద ప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు



